క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో రూ 23 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో యూజీడీ, మంచినీటి పైపు లైన్ పనులు పూర్తయిన తర్వాత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టుతున్నామన్నారు. దీర్ఘకాలికంగా సీసీ రోడ్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈఈ లక్ష్మణ్,డీఈ లౌక్య,ఏఈ శ్రీకాంత్, వివిరజనీకాంత్,జీఎస్వీసతీష్‌కుమార్,గుండాని రంజన్, సత్యమూర్తి,రాము యాదవ్, బాబు, ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు ప్రాధాన్యం



రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గ ఏ–బ్లాక్ అధ్యక్షులు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ బీజేపీకి చెందిన వల్లపు శ్రీకాంత్‌యాదవ్‌తో పాటు పలువురు కార్యకర్తలు శనివారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల్లో నియమకానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధులు మేకల శివారెడ్డి, మహ్మద్ తోఫిక్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెరిక కులస్తుల సంక్షేమానికి కృషి

మల్లాపూర్: పెరిక కులస్తుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు బుసాని రఘు అన్నారు. శనివారం మల్లాపూర్ అశోక్‌నగర్‌లో ఉప్పల్ నియోజకవర్గ పెరిక కులస్తుల జనరల్ బాడీ సమావేశం సోమసాని అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా బుసాని రఘు, ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి స్థాయి కమిటీని వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రేటర్ హైద్రాబాద్ గౌరవ అధ్యక్షులు దొంగరి మనోహర్, అధ్యక్షులు బత్తిని పరమేష్, మాడి శెట్టి శ్రీధర్, శ్రీనివాస్ ,రాజు, సంతోష్,రాంమెహ్మన్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

ఉప్పల్: గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్న వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన శనివారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. మెదక్ జిల్లా పర్యాతాపూర్ ప్రాంతానికి చెందిన అభిలాష్(22) బీటెక్ నాల్గవ సంవత్సరం చదువుతూ అన్నోజిగూడలో హాస్టల్‌లో ఉంటున్నాడు. శనివారం శిల్పారామం వద్ద గంజాయి సేవిస్తూ పోలీసులకుపట్టుబడ్డాడు. అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయాన్ని చెప్పాడు. అతని వద్ద నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

బాధితురాలికి ఆర్థికసాయం

మల్లాపూర్: నాచారం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన రమణమ్మకు నాచారం డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎల్లగోని అభిషేక్ గౌడ్ రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ఆరు నెలలకు సరిపడా నిత్యావసరా వస్తువులు, 50 కేజీల బియ్యం అందజేశారు. బీజేవైఎం నేతలు ఓరు గంటి వెంకటేష్, సాయిగౌడ్, మహేష్‌గౌడ్,బాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. రమణి సిద్ధి ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిల్ల శివ పార్వతి శిష్య బృందం ఆలపించిన కీర్తనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



మౌలాలి: మౌలాలి సంతోష్‌మానగర్‌లోని శ్రీను స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో మెగా ముగ్గుల పోటీలు



ముగ్గులు వేసే స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని మేడిపల్లి చౌరస్తాలోని ఏవీ కన్‌స్ట్రక్షన్స్ స్థలంలో మేయర్, పాలకవర్గం ఆధ్వర్యంలో మెగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి వెల్లడించారు. పీర్జాదిగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఏక కాలంలో మూడు వేల మంది ఆడపడుచులతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగకు అందమైన రంగవల్లలతో స్వాగతం పలికేందుకు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆదివారం ఉదయం 10గంటల నుంచి 11 గంటల వరకు ఈ మెగా పోటీలు జరుగుతాయని, ప్రథమ బహుమతి రూ 20వేలు (ముగ్గురు) ద్వితీయ బహుమతి రూ 15వేలు(ముగ్గురు) తృతీయ బహుమతి రూ.10వేలు(ముగ్గురు)నాలుగవ బహుమతి రూ 5వేలు(20మందికి) పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జూట్ బ్యాగ్‌ను ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు.

బాధితులకు ఆర్థికసాయం

సాక్షి ఎఫెక్ట్..

కాప్రా: ఆపద సమయంలో బాధితులను ఆదుకోవడంలో మీడియా తనకున్న ప్రాధాన్యతను మరోసారి నిరూపించుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని మీడియాలో ప్రచురితం కావడంతో అది చూసిన ఓ వ్యక్తి మానవత్వంతో ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు. కాప్రా గాంధీనగర్‌కు చెందిన సల్ల బిక్షపతి లివర్ సమస్యతో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించింది. ఈ విషయంపై ఈ నెల 5వ తేదీన సాక్షిలో ప్రచురితమైన ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు అనే కథనానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు గోగికర్ శివ కుమార్ స్పందించారు. శనివారం బిక్షపతి ఇంటికి వెళ్లి సమస్యను తెలుసుకొని వైద్యానికి కావాల్సిన ఖర్చు మొత్తం భరిస్తానని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. వెంటనే బిక్షపతిని నిమ్స్ ఆస్పత్రికి తరలించి పరీక్షలు చేయిస్తున్నారు. బిక్షపతి ఆరోగ్యంగా తిరిగి ఇంటికి చేరేలా దారి ఖర్చులతో సహా చికిత్స కోసం అయ్యే పూర్తి ఖర్చు అందిస్తానని శివకుమార్ పేర్కొన్నారు. శివకుమార్ మానవత్వంను చూసి స్థానిక వాసులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.



బిక్షపతికి వైద్య ఖర్చులు అందిస్తున్న గౌలికర్ శివకుమార్‌తో స్థానికులు

ఘనంగా సంప్రదాయ వేడుకలు



సంప్రదాయ దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న దృశ్యం

రామంతాపూర్: ఆరోరా పీజీ కళాశాలలో అరోవ పేరిట శనివారం ఘనంగా నిర్వహించిన సాంప్రదాయ వేడుకల్లో విద్యార్థులు దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభింభించే దుస్తులు ధరించి పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.మాధవి మాట్లాడుతూ.. భారత దేశ విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలతో భిన్నత్వంలో ఏకత్వంలో ఉందని, యువత ప్రాశ్చాత్య పోగడలకు పోకుండా దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ, ఎంసీఏ విభాగాధిపతులు సతీష్‌కుమార్, దేవేందర్‌రావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన అర్చక పరీక్షలు

కుషాయిగూడ: గత రెండు రోజులుగా కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయంలోని నిర్వహించిన జిల్లాస్థాయి అర్చక పరీక్షలు శనివారం ప్రశాంతంగ ముగిసిపట్లు ఆలయ ఈఓ ఎం .వీరేశం తెలిపారు. రెండు రోజులు జరిగిన ఈ పరీక్షల్లో 201 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలు నోడల్ అధికారిణి అన్నపూర్ణ పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య



కుమార్ (ఫైల్)

ఉప్పల్: ప్రేమ విఫలమై ఓ యువకుడు చేయి కట్ చేసుకుని, ఆపై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ చిలుకానగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. చిలుకానగర్ మార్కెండేయ నగర్ ప్రాంతానికి చెందిన అరువమాల రాజు చిన్న కుమారుడు అరువమాల కుమార్(27) వృత్తి ఎలక్ట్రీషియన్‌గా జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం ఇంట్లో ఉన్న వారంతా వారి వారి పనుల మీద వెళ్లడంతో ఇంట్లోనే ఉన్న కుమార్ అప్పటికే ప్రేమ విఫలమై మానసిక వేదనతో ఉన్నాడు. ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో చేయి మణికట్టును చాకుతో కోసుకున్నాడు. అలాగే నేరుగా వెళ్లి చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లి రుబీ స్థానికుల సహాయంతో వెంటనే కిందకు దింపి చూడగా అప్పటికే మృతి చెందాడు. ప్రేమ విఫలమవ్వడంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

మహాబూత్ సమ్మేళన్‌కు హాజరైన కార్పొరేటర్

మౌలాలి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన మహా బూత్ సమ్మేళన కార్యక్రమం మల్కాజిగిరి నియోజకవర్గంలోని నేరెడ్‌మెట్ సరస్వతి ఫంక్షన్‌హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ తన బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాలతో, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయిబాబు, నాయకులు వెంకటేష్, శివగౌడ్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, కిరణ్, శ్రీరామ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం



కుషాయిగూడ: ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. అనారోగ్యం బారినపడ్డి చికిత్స పొందిన చర్లపల్లి డివిజన్, గణేష్‌నగర్ కాలనీకి చెందిన దామోదర్‌రెడ్డికి లక్ష రూపాయాల సియం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ఆపన్నహస్తమన్నారు. అర్హులైన పేదలందరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం అందేలా చూస్తానన్నారు. బీఆర్ఎస్ నాయకులు నాగిల్ల బాల్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే వంతెన పనులు ప్రారంభం



మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్, న్యూ అంబేద్క ర్‌నగర్,కార్తికేయనగర్ లలో వంతెన (బ్రిడ్జి) పనులు ప్రారంభమవుతాయని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటి సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. శనివారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి వంతెనలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు అంజి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి



కేలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న కురుమ సంఘం ప్రతినిధులు

బోడుప్పల్: కురుమ కులస్తులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండె శ్రీకాంత్ కురుమ, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య కురుమ అన్నారు. బోడుప్పల్ ఎస్ఎస్ఎస్ గార్డెన్‌లో శనివారం రాష్ట్ర కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సరం కేలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఐదుగురు కురుమ కులస్తులను అసెంబ్లీకి పంపే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గొరిగె నర్సింహ్మ కురుమ, శ్రీశైలం బీరప్ప, కోశిక శ్రీనివాస్ కురుమ, గోపాల్, మొండ్ర ఐలయ్య, కుండే వెంకటేశ్ కురుమ, మిరియాల నవీన్ కురుమ, కానుగొంటి వెంకటేశ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడ: శ్రీసోమవంశ సహస్ర అర్జున క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, సమాజ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రతన్ సూర్యప్రకాష్, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌నాథ్, ప్రధాన కార్యదర్శి సర్వేష్, మన్మోహన్, శ్యామ్, జ్యోతి, విశాల్, శివాని, విక్రమ్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్‌దే విజయం

రామంతాపూర్: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం బీ–బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పేదల వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, పేదల సంక్షేమానికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ అనే నినాదాన్ని కార్యకర్తలు, నేతలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. అనంతరం రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహ్మద్ రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా విజయభాస్కర్, సతీష్, ప్రధాన కార్యదర్శిగా సందీప్, సెక్రటరీగా రాకేష్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, రవి, సెక్రటరీగా వంశీ యాదవ్, నర్సింహా, సాయి, రామ్‌కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి మహ్మద్ తోఫిక్, నాయకులు గిరిబాబు, బాలరాజు, జలీల్ పాషా, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

కాప్రా: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాప్రాలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందచేశారు. రామచంద్రగౌడ్, బైరీ నవీన్‌గౌడ్, సంజీవరెడ్డి, ఇంద్రయ్య, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, సికిందర్, గిల్‌బర్ట్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



అల్వాల్: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయని అల్వాల్ డివిజన్‌కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్‌లోని మహాబోధి విద్యాలయంలో గత రెండు రోజులుగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆదివారం కార్పొరేటర్ తిలకించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిద రకాల ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు. విద్యాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మచ్చబొల్లారం అభివృద్ధికి కృషి

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ రాజీ జితేంద్రనాథ్ అన్నారు. డివిజన్ పరిధిలోని శనివారం ఆయన రాజీవ్ వీకర్ సెక్షన్ కాలనీలో పర్యటించారు. కాలనీలో రోడ్డు, నీటి కుంటలను శుభ్రం చేయడం, అక్రమ నిర్మాణాలను అరికట్టడంతోపాటు రోడ్డు వెడల్పు చేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, వెంకటేష్‌గౌడ్, సతీష్ పాల్గొన్నారు.

సంపూర్ణ సహకారం అందజేస్తా



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి..

కుషాయిగూడ: సీనియర్ సిటిజన్స్ కావాల్సిన సౌకర్యాల కల్పనకు తనవంతు సంపూర్ణ సహకారం అందజేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ భవనంలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను శనివారం స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించి, వారి అనుభవాలను అవగతం చేసుకోవాలన్నారు. కాలక్షేపం కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌లో అన్ని వసతులను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. వారితో కలిసి కేక్ కట్ చేసి కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వరరావు, సత్తిరెడ్డి, సుఖేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆదిరెడ్డి, రామచంద్రమూర్తి, రామకృష్ణ, దేవరాజు, గాలయ్య, బాలయ్య, గణేష్, లక్ష్మారెడ్డి, సేనాపతి, రమణ, అంజయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలి



కేలండర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు

కుషాయిగూడ: కార్మికులంతా ఐక్యంగ పోరాడి హక్కులు సాధించుకోవాలని ఈసీఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఈసీఐఎల్‌లోని యూనియన్ కార్యాలయంలో 2023 నూతన సంవత్సర కేలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అమలు చేసిన ఈఎల్ సౌకర్యంతో ప్రతి కార్మికుడు 14 వేల లబ్ధి పొందాడన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగించి సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు జోషి, ప్రవీణ్, అజయ్, చలం, నగాబాబు, బాలకృష్ణ, రాజశేఖర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలాజీ ఆలయంలో ముగ్గుల పోటీలు

అల్వాల్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ మహిళా సమాఖ్య విభాగం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

‘తెలంగాణలో అవినీతి పాలన’



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కుషాయిగూడ: తెలంగాణలో పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. శనివారం చర్లపల్లి సిరి గార్డెన్స్‌లో బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ బూత్‌కమిటిల మహా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్‌కమిటీల స్వశక్తీ కరణలో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలు వర్చువల్ మీటింగ్‌లో బూత్‌కమిటీల ప్రతినిధులతో మాట్లాడి దిశనిర్దేశం చేశారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ మాట్లాడుతూ తెలంగాణాలో ముఖ్యమంత్రి చెప్పేదొకటి, చేసేదొకటన్నారు. ప్రజల మనోభావాలు, జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. అభివృద్ధిపై పట్టించుకోకుండా కేవలం రాజకీయాలపైనే దృష్టి పెడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలపై బూత్‌స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నేతలు ప్రజల్లో ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పాలక్, మాజీ మంత్రి విజయరామారావు,నియోజకవర్గ ప్రబారి తిరుపతిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, హబ్సీగూడ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సోమశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అల్వాల్: అల్వాల్‌కు చెందిన తిరుమల ఎన్‌క్లేవ్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ శనివారం జరిగింది. అధ్యక్షుడిగా ఎంఎస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా జితేందర్‌రావు, కోశాధికారిగా వంశీకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రాజు, రాజిరెడ్డి, మురళీధర్‌రావు, సుధాకర్‌రెడ్డి, జగపతిరెడ్డి, రమణారెడ్డిలు నియమితులయ్యారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

హబ్సిగూడ: టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డిని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గంలోని డివిజన్లలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆయన వినతిపత్రం అందచేశారు. బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

బోడుప్పల్: విద్యార్థులంతా ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలని పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్‌కుమార్ అన్నారు. బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్‌లో శనివారం జరిగిన విద్యార్థి సాధికారత దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలు చేశారు. తరగతి గదిలో నేర్చుకున్న వివిధ కళలను ప్రదర్శించారు. తల్లిదండ్రులు విద్యార్థులు వలే విద్యార్థులు టీచర్ల మాదిరిగా విద్యా బోధన చేయడం ఆకట్టుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా మాట్లాడగలిగే శక్తిని, సహజ సిద్ధమైన ఆలోచనలు వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తనూజ, వైస్ ప్రిన్సిపాల్ తనుప్రీత్, హెడ్ మాస్టర్ సునంద, అకాడమిక్ కో ఆర్డినేటర్ వైష్ణవి,విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేంద‌ర్‌సింగ్ చౌహాన్‌ని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల కాలనీలను ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు, అదేవిధంగా జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీలను కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌కు మార్చాలని ఆయన వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా ఈ నెల 25వ తేదీన ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ కేలండర్ ఆవిష్కరణ

మల్లాపూర్: నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కేలండర్‌ను శనివారం నాచారం సిఐ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం కేలండర్ రూపొందించిన రాగిరి మోహన్‌రెడ్డిని సిఐ అభినందించారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ సంక్షేమాభివృద్ధికి కోసం మోహన్‌రెడ్డి 25 కుర్చీలు, సత్యనారాయణ 5 కుర్చీలు, పద్మారెడ్డి రూ.15వేలు, రవీందర్‌రెడ్డి రూ.12 వేలు, రామకృష్ణ రూ.5 వేలను ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కార్యదర్శి శ్రీశైలం, డైరెక్టర్ పాండురంగం, మల్లికార్జున్‌గౌడ్, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.